సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 01, డిసెంబర్ 2024 పేజీలు - 8

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో...

# కార్తీక వన భోజనాలకు వెళ్లిన జర్నలిస్టులు








*నల్లగొండ జిల్లా బ్యూరో*

క్షణం తీరిక లేకుండా నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో గడిపే జర్నలిస్టులు.. అంతా ఒకచోట చేరి సందడి చేశారు. రెండు మూడు గంటలు తమ పనులన్నీ పక్కకు పెట్టి ఒక్కటిగా జత కట్టారు. మేమంతా ఒక్కటే అంటూ ఐక్యతను చాటారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సందడిగా గడిపారు. కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ పార్కులో నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఒక కుటుంబ సభ్యుల్లా అందరూ ఒక్కచోట చేరి భోజనాలు చేశారు. అంతకు ముందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదట పరిచయ కార్యక్రమం తర్వాత బృందాలుగా ఏర్పడి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టుల కోసం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసిన నల్గొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల జర్నలిస్టుల మధ్య ఐక్యమత్యం పెరుగుతుందని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల తోడ్పాటు ఉంటే భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమం కోసం, కుటుంబ సభ్యులతో కలిసి ఆటవిడుపు కోసం, ఆరోగ్యం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన టీమ్‌లకు ప్రెస్‌క్లబ్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారులు, దోసపాటి సత్యనారాయణ, ఎం.యాదగిరి, వెంకటేశ్వర్లు, సోమ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు : కట్టా సుధాకర్, విజయ భాస్కర్, యాదయ్య, మదనాచారి, కార్యదర్శులు : జూలకంటి అశోక్ రెడ్డి, వరకాంతం కిరణ్ రెడ్డి, ఉయ్యాల లింగయ్య, సంయుక్త కార్యదర్శులు : నేతి ఉపేందర్, బజరంగ్ ప్రసాద్, రవీందర్, సయ్యద్, పి.రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జె.కృష్ణ, సత్యనారాయణ, కనకయ్య, ప్రేమ్ కుమార్, అశోక్ కుమార్, బి.జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు చెరువులే ప్రాణాదారం

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించాలి**

**- గొలుసుకట్టు చెరువుల లింకు నాళాలను పునరుద్ధరించాలి**

**- నియోజకవర్గ నీటి వనరులు వాటి లభ్యత, ఉపయోగం పై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలకు చెరువులే ప్రాణాదారం అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.శనివారం మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులను పటిష్ట పరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని నీటిపారుదల శాఖ అధికారులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు.ఈ భూమి మీదనే అత్యధిక ఫ్లోరైడ్ రక్కసివున్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమన్నారు.ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్ళించినట్లయితే భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసు కట్టు చెరువులకు నీరు వచ్చే ఫీడర్ ఛానల్ లను పటిష్టం చేయడంతో పాటు ఆయా చెరువులలో పేరుకుపోయిన పూడికను తీయడం, కట్టలను పటిష్టం చేయడం లాంటి పనులను విడతల వారీగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరారు. దానికోసం డిసెంబర్ నెలలో చెరువులను పటిష్టం చేయడానికి సైట్ సర్వే పూర్తి చేసి అంచనాలు రూపొందించే పని పూర్తి చేయాలన్నారు.జనవరి మాసం నుండి జులై మాసం వరకు ఆరు నెలల్లో ఎంపిక చేసిన చెరువులను పటిష్టం చేయాలన్నారు. వర్షాకాలం రావడానికి ముందే చెరువులను పటిష్టపరిచేలా ప్రణాళికలు ఉండాలని కోరారు.భూగర్భ జలాలను పెంచడానికి చెరువులతోపాటు వాగులపై ఎన్ని చోట్ల మత్తడి( మట్టితో నిర్మించే మినీ చెక్ డ్యాం) నిర్మాణాలు చేపట్టాలి. వాగులపై ఎన్ని చోట్ల చెక్ డ్యాములు నిర్మించాలి, వెల్మకన్నే , శేషులేటి వాగు ఫీడర్ ఛానల్ పనుల పునరుద్ధరణ, గొలుసు కట్టు చెరువులతో పాటు మిగతా చెరువులలో నీటిని నింపడానికి కావలసిన వనరులను, చేపట్టాల్సిన పనులపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. విడతల వారీగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 669 చెరువులను పటిష్ట పరచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజక వర్గం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, ఏ.ఈ లు పాల్గొన్నారు.

# రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గోన్నారు. ఈ రైతు పండుగ వేడుకల్లో కొలనుపాక చౌరస్తా నుండి ట్రాక్టర్‌లో రైతుల కలసి కలెక్టర్ హనుమంతరావు గారికి పక్కన కూర్చుపెట్టుకొని స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదిక వద్దకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు వెళ్లారు. ఈ సందర్భంగా రైతు వేదికలో సమావేశం నిర్వహించి రైతులను, ఉద్దేశించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి చర్చిస్తూ రైతుల అభిప్రాయలు సేకరించారు. అనంతరం మహబూబ్‌నగర్‌లో జరిగిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు పండుగ బహిరంగ సభలో పాల్గొని రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పెద్దపీట వేశారని, రైతులకు రుణమాఫీ చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో ఈ ఖరీఫ్‌లో 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ 18వేల కోట్లు తో 24 లక్ష మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. 7625 కోట్లతో రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. 10444కోట్లతో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని. 1433 కోట్ల రైతు బీమా అందిచరన్నారు. 10547 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు జరిగిందని యాదాద్రిలో 293.68కోట్లు రూపాయల రుణమాఫీ జరిగిందని. ఆలేరు నియోజకవర్గంలో 201.93 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. 11,690 మంది రైతులకు 111.65 కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయబోతున్నారన్నారు. 500బోనస్ తో ఎకరానికి 10 నుండి 12 వేల రుపాయాల లాభం చేకూరిందన్నారు. సన్నల బోనస్ 365 మందికి 86లక్షలు చెల్లించటం జరిగిందన్నారు. కావున గత ప్రభుత్వం చెప్పుడు మాటలతో కాలం గడిపిందన్నారు. ఆలేరు నియోజక వర్గంలో ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తామన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన గాజుల మధు ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఒక క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ మెంబర్ గాజుల ఉపేందర్,గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి సంద జ్యోతి, సీనియర్ నాయకులు గాజుల సుందరయ్య, కట్ట ప్రేమమ్మ,,బొప్పని రమేష్, పెద్దింటి నాగలింగం, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహంలో శనివారము హైదరాబాద్ వనస్థలిపురంకి చెందిన మహమ్మద్ అలీ సౌజన్యంతో సుమారు రూ .15 వేల విలువ గల 45 దుప్పట్లను విద్యార్థులకు మండల తహసిల్దార్ మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. కాక ఇటీవల హాస్టల్లో తహసిల్దార్ మహేందర్ రెడ్డి రాత్రి బస చేసిన నేపథ్యంలో విద్యార్థులకు సరిగా దుప్పట్లు లేకపోవడంతో ఈ విషయం తెలుసుకొని దాత సహాయంతో నేడు విద్యార్థులందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే బీసీ హాస్టల్‌కి ఇన్వర్టర్‌ని కూడా ఇస్తానని హామీ ఇచ్చారు. వీరితోపాటు డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ కరుణశ్రీ తదితరులు ఉన్నారు.

# మల్ల యోధులు ఉవ్వెత్తున తరలిరండి

## డా: మంచాల లింగస్వామి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మాల మాల ఉపకులాల ఆధ్వర్యంలో మాలల అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కోసం నేడు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జన సభకు మల్ల యోధులు ఉవ్వెత్తున తరలిరావాలని ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా మాలలు నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షలకు పైగా మాల మాల ఉపకులాలు ఉన్నాకానీ మాలల జనాభా చాలా తక్కువగా ఉందని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ఆయన ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 నిబంధన ప్రకారం రిజర్వేషన్లను మార్పులు చేర్పులు చేయాలన్న పార్లమెంట్ కు మాత్రమే అధికారం ఉంటుందని రాష్ట్రాల వారిగా చేయడానికి వీలు లేదని ఆయన అన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టడం దారుణమైన చర్యేనని అన్నారు. మాల మాల ఉప కులాలు స్వచ్ఛందంగా తరలి రావాలని మాలల ఆత్మగౌరవం నిలబడడం కోసం వారిలో చైతన్యాన్ని కలిగించడం కోసం ఉమ్మడిగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచానికి మల్ల విద్యను పరిచయం చేసిన పోరాట పటిమను ప్రతి ఒక్క మాల గుర్తుచేసుకొని ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలలో విద్య విలువలను నేర్చుకున్నామని కులవృత్తి సంకెళ్లను వేసుకోక చదువుకై మాలలు పరిగెత్తారని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌కి లక్షలాదిగా మాలలు తరలివచ్చి జై భీమ్ జై మాల నినాదాలతో మాలల ఆత్మగౌరవ సభను హోరెత్తిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి మాలల సత్తా చాటాలని డాక్టర్ మంచాల లింగస్వామి ఈ సందర్భంగా తెలిపారు.

# విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## - ఎస్ఐ వీరాశేఖర్




తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై వీరాశేఖర్ అన్నారు. శనివారం పగడాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్‌లో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అదేవిధంగా 'మిషన్ పరివర్తన్' కార్యక్రమం పట్ల విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి డ్రగ్స్ ఆల్కహాల్ వంటి వాటి పట్ల విద్యార్థులు యువత దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మనిషి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు.మత్తు వ్యసనాల బారిన పడడం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థికంగా చితికి పోతారన్నారు.విద్యార్థులు యువత వాటి పట్ల ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మత్తుకు బానిసలై సుఖమంతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.విద్యార్థులు,యువత ఒత్తిడిలో ఉన్నప్పుడు స్నేహితులు లేక ఉపాధ్యాయులకు తెలియపరచాలన్నారు.క్షణికావేశంలో ఎటువంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల పరివర్తనలో మార్పులు సహజంగా జరుగుతాయని అన్నారు.మంచి స్నేహంతోనే మీ ప్రవర్తన మారుతుందని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎల్. బ్రహ్మచారి,శ్రీనివాస్ చారి,సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్..... పాఠశాల సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, సయ్యద్, శ్యాంసుందర్ రెడ్డి, వి.శ్రీనివాస్,బషీర్,మంజుల, మోక్షరాణి, సరిత, శోభారాణి లక్ష్మీ, కళ్యాణి, మంజుల,మల్లీశ్వరి,రాధిక, హామీదా, సింహాద్రి, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడు మృతదేహాన్ని సందర్శించిన పిల్లి రామరాజు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామం బీజేపీ ముఖ్య నాయకులు కమ్మలపల్లి శంకర్ తండ్రి కమ్మలపల్లి సైదులు అనారోగ్యంతో మరణించగా వారి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, నల్గొండ పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలలు నిండిన చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారము మొదలు పెట్టాలని తెలిపారు. అనుబంద ఆహారంతో పాటు చిన్నారికి రెండు సంవత్సరంలు నిండే వరకు తల్లిపాలు కొనసాగించాలన్నారు. చిన్నారులకు ఆహారం పెట్టేటప్పుడు చేతులు పాత్రలు శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, విమలాదేవి, లక్ష్మి ,అంగన్వాడి ఆయా ముత్తమ్మ, తల్లులు పాల్గొన్నారు.



# శ్రీకాంత్ చారి వర్ధంతిని యూత్ డేగా నిర్వహించాలి

## పన్నాల గోపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ జన సమితి అనుబంధ యువజన సమితి విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో "తెలంగాణ యూత్ డే" సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, టీజేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ నరసింహ చారి నల్లగొండ జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్లో ఉన్న శ్రీకాంతాచారి విగ్రహము ముందు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరినారు. విద్యార్థి జన సమితి జిల్లా నాయకులు సైదా మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని "తెలంగాణ యూత్ డే"లి గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్‌గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 11 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించింది. గత పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం 80 వేల ప్రభుత్వ ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఏస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది. అన్నారు. "తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉంది. తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావాలి. అలాగే, గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, బి.అనిల్, డి.సతీష్, జి.నరసింహ, వినోద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను ఎత్తివేయాలని గ్రామస్తుల ధర్నా



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధి లోని పిల్లాయిపల్లి గ్రామంలోని రంగనాథ స్వామి దేవాలయం భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించడంతోపాటు అక్రమంగా నివాసం ఉంటున్న కుతాటి యాదగిరి ఊర్లో ఉన్న సదరు వ్యక్తులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని అఖిలపక్ష కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారము గ్రామంలో ధర్నా నిర్వహించారు. అఖిల పక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ గత రంగనాథ స్వామి దేవాలయానికి రామచంద్రం భూమిని జాతర కోసం వాడుకోవడానికి స్థానిక యాదగిరి తనకు స్థలం లేక తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకోవడంతో ఆలయ చుట్టు ప్రహరీ గోడ నిర్మించడానికి స్థలంలో ఏర్పాటు చేసుకున్న గుడి సెలను తొలగింపు కార్యక్రమంలో గత నెల రోజుల క్రితం యాదగిరికి తెలుపగా స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించి స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి గోడ నిర్మాణం చేస్తుండగా గ్రామానికి చెందిన అందరూ అక్కడికి వెళ్లి తనకు చెప్పి గోడని కూల్చేస్తుండగా కావాలని తన భార్య జెసిపికి అడ్డు వచ్చి క్రమంలో గాయాలు కాగా ఈ నేపథ్యంలో ఎలాంటి దూషణలు చేయకుండానే యాదగిరి మాపై అక్రమంగా దూషణ చేశారని కేసులు పెట్టారని, గుడి స్థలాన్ని కబ్జా చేయడమేకాక అక్రమంగా పెట్టిన కేసులను తొలగించాలని, పోలీసులు గ్రామానికి వచ్చి క్షుణంగా విచారణ జరిపించిన అనంతరం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కాగా చౌటుప్పల్ ఏసీపీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందెల హరీష్ యాదవ్, బందారపు లక్ష్మణ్ గౌడ్, రంగ విశ్వనాథం, పడాల సతీష్ చారి, మార్తా సత్యనారాయణ, తోట శ్రీనివాస్, పత్తి బిక్షపతి, శంకర్, బి.రెడ్డి సందీప్ రెడ్డి, రంగ భాస్కర్, కట్ట శేఖర్ రెడ్డి, లింగాల సురేష్, చంద్రశేఖర్, గౌతంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గాయత్రి స్కూల్లో బ్లూ డే



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని గాయత్రి స్కూల్లో వేడుకలో భాగంగా పాఠశాలను మొత్తం బ్లూ రంగులో అలంకరించారు. ప్రిన్సిపాల్ అనురాధా మాట్లాడుతూ పాఠశాల ఆవరణ టీచర్స్ విద్యార్థులు మొత్తం నిలివర్ణంగా మారిపోయి ఆకాశం యొక్క ప్రశాంతత, నీటి చల్లదనాన్ని వర్ణించే నీలం నీలిరంగు జీవితాన్ని ప్రశాంతతను, పసిపిల్లల ప్రశాంతతను కోరుకునే నీలిరంగు ఎంతో ప్రాముఖ్యత ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మురలీధర్ రెడ్డి, కొంతము భిక్షపతి, పాలకూర్ల వెంకటేశం బిమిడి కవిత లక్షమన్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయాలి

## పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న వేలాది మందితో నిర్వహిస్తున్న సిపిఎం జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చినారు. నల్గొండ మండల కమిటీ సమావేశం ఉప్పుల గోపాల్ అధ్యకత సుందరయ్య భావనంలో జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుటు మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన సిపిఎ నల్గొండ జిల్లా మహాసభలు డిసెంబర్ 2,3,4, తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జిల్లాలో అనేక సమస్యలు నేటికీ జిల్లా ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగింది.




జిల్లాలో విద్య, వైద్యం, ప్రాజెక్టులు, కాలువలు, సంక్షేమం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ ప్రభుత్వం దిగి ఈ ప్రభుత్వం వచ్చినా నేటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడ లాగే సమస్యలు ఉన్నాయని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు, కలెక్టరేట్ ముందు 48 గంటల దీక్షలు, మూసి జల కాలుష్యానికి వ్యతిరేక పోరు యాత్రలు చేసి సమస్యలను ఎజెండా మీదికి తెచ్చి పరిష్కారం కోసం ముందుండి పనిచేసింది, పని చేస్తుంది అన్నారు. ఇప్పటికీ జిల్లాలో సాగునీటి సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, చేతివృత్తులు, కాలుష్యం, మహిళా, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కాక ఎదురు చూస్తున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించి నూతన పోరాటాలను రూపొందిస్తామని తెలియజేశారు. నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వన్నెతెచ్చిన ప్రాంత ఉద్యమ వీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పోరాటాల పురిటిగడ్డ మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్న మహాసభల సందర్భంగా 2వ తేదీన వేలాది మంది తోటి భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి తోపాట జిల్లా, మండలా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ సభలన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాలుప రాజు సైదులు జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాడా పోలె సత్యనారాయన, కొండా వెంకన్న బొల్లు రవీందర్ బొల్లోజు భారతమ్మ మల్లెబోయిన లింగస్వామి కండె యాదగిరి పాల్గొన్నారు.

# రైతు పండుగ సభకు బయలుదేరిన వలిగొండ రైతులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్‌లో చేపట్టిన రైతు పండుగ సభకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చలో మహబూబ్‌నగర్ కార్యక్రమానికి వలిగొండ మండలం నుండి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు నరేందర్ రెడ్డి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య నాయకులు బత్తిని సహదేవ్ పులిపలుపుల రాములు ఎస్.కె రసూల్ రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఆసక్తి, అవసరం వున్నవారు అడ్మిషన్లు పొందాలని పోచంపల్లి ఉన్నత పాఠశాల కో ఆర్డినేటర్, టి.కే రాజారెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని వెంటనే అడ్మిషన్లు తీసుకొని కోర్సుపూర్తి చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డు షీట్, టి.సి,ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటోతో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్లు పొందే చివరి తేదీ డిసెంబర్ 11 అని వివరాలకు పోచంపల్లి ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని, లేదా 8341960246 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు



మునగాల, మేజర్‌న్యూస్ : రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు కోరారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్లు యధాతథంగా కొనసాగించాలని 27 శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచడం ద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని సుదీర్ఘ కాలంగా బీసీలు చేస్తున్న పోరాటానికి లభించిన విజయం అని దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజ్యాధికారం సాధించాలన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ బీసీలు పాలితులు గానే మిగిలిపోయారని, బీసీలు తమ హక్కుల కోసం పాలకులను యాసించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు చిలకరాజు శ్రీను, కొమ్మరాజు వెంకట్ ఉన్నారు.

# బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, జలాల్‌పురం గ్రామానికి చెందిన బైరు లావణ్య, భర్త బైరు చంద్రయ్యగౌడ్ అనే నేను, పుట్టింటిలో చెరుకు మంగాలుగా ఉన్న నాపేరును వివాహానంతరం మెట్టింటిలో బైరు లావణ్యగా మార్చుకోవడం జరిగింది. కావున బైరు లావణ్య, చెరుకు మంగాలు రెండు పేర్లు కూడ నావే. నా ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాన్ కార్డులో కూడ బైరు లావణ్య, అలియాస్ చెరుకు మంగాలు అని ఉంది. నాపేరు మార్పుపై ఎవరికైన అభ్యంతరాలు ఉంటే ఫోన్ నెంబర్ 9848936674కు తెలియజేయగలరు.

# ఐఎఎల్ రాష్ట్ర మహాసభలుకు తరలివెళ్లిన న్యాయవాదులు



కోదాడ, మేజర్‌న్యూస్ : హనుమకొండలో జరుగుతున్న ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రెండవ రాష్ట్ర మహాసభలకు సూర్యాపేట జిల్లా కోదాడ నుండి శనివారం పెద్ద సంఖ్యలో లాయర్లు తరలి వెళ్లారు. కోర్టు ప్రాంగణంలో వారి వాహనాలను సీనియర్ న్యాయవాది చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, బార్ అసోసియేషన్ సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డిలు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. న్యాయవాద వృత్తిలో ఎదురవుతున్న సవాళ్లు, వాటి పరిష్కారం పై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు ఐఎఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు తెలిపారు. ఈ సభలకు తరలివెళ్లిన వారిలో కోదాడ అధ్యక్షుడు ఎస్ కే రహీం, ఉపాధ్యక్షులు కోడూరు వెంకటేశ్వరరావు, తాటి మురళి, జాయింట్ సెక్రెటరీ ఆవుల మల్లికార్జున రావు, సంఘం జిల్లా బాధ్యులు దొడ్డ శ్రీధర్, బెల్లంకొండ గోవర్ధన్, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతు రావు, డి వీ లక్ష్మీకాంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, చెన్న బల నరసయ్య, జూనియర్ న్యాయవాదులు సామా నవీన్, పెద్దబ్బాయి, నాగుల మీరా, నాగుల పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్ వున్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శనివారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ క సిరెడ్డి నారాయణ సతీమని శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ కమిటి చైర్మన్ కసిరెడ్డి ఇందిరా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివాలయం సన్నిదానం గురు స్వాములు తలారి మల్లేష్ ముదిరాజ్,మెరుగు లక్ష్మీనారాయణ గౌడ్,చెరుకు ధనంజయ గౌడ్ పొన్న సురేందర్,కొండూరు మల్లేష్ గౌడ్ చింతల మహిపాల్ రెడ్డి,నకిత్త అశోక్, సత్యనారాయణ,మదు,కొండూరు వెంకటేశ్వర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు ఆరె నరసింహ ముదిరాజ్,ఎలిమిజాల నాగరాజు గౌడ్,ఆలయ కమిటి సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో దుప్పట్ల పంపిణీ

తిరుమలగిరి మేజర్‌న్యూస్:-తిరుమలగిరి మండల కేంద్రంలో నివాసముంటున్న ప్రవాస కుటుంబాలకు లయన్స్ క్లబ్ అద్వర్యంలో లయన్ రేవూరి రమణారెడ్డి సహాకారంతో 20కుటుంబాలకు దుప్పట్ల పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేష్,కార్యదర్శి సోమేష్,ట్రేజర్ డా.రమేష్, పద్మారెడ్డి, రమణారెడ్డి,రామచంద్రయ్య గౌడ్,కృష్ణమాచారి, శ్రీను తదితరులు పాల్గోన్నారు.



# మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసి ఏర్పాటు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులు నూతనంగా జేఏసి కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా కందుకూరి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహాకరించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యసలహాదారులుగా బెల్లి యాదగిరి,మహేష్,గౌరవ అధ్యక్షులుగా నిర్మల ఎల్లమ్మ, ఉపాధ్యక్షులు ఉమేష్,ప్రదాన కార్యదిర్శి సోమనర్సయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## రైతుబంధు సమితి అధ్యక్షుల కుటుంబాన్ని

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ డీసీసీబీ చైర్మన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా : మోటకొండూర్ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు భూమండ్ల ఐలయ్య గారి మాతృమూర్తి నిన్న రాత్రి పరమపదించారు. వారికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. వీరి వెంట టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# చెరువులకు ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రామాజీపేట, తాళ్లగూడెం గ్రామాల్లో చెరువులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాజిపేట, తాళ్ల గూడెం గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి
- ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి
- కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల. ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లి కి మకర తోరణాల ప్రతీష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.మకర తోరణాల దాతలు దెంది. శోభ వెంకట్ రెడ్డి, దెంది. వినోదమ్మ జంగారెడ్డి కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.గత పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిందని ,ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.ఈ సారి కూడా నిర్విఘ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది, ప్రభుత్వ కార్యకలాపాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని మనసారా ఆ భగవంతుని ప్రార్థించునట్లు ఆమె తెలిపారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమలో గొల్లపల్లి శివ స్వాములు, నక్కనమోని. పరమేష్,కేతావత్ .జగన్ నాయక్,శ్రీను నాయక్ పరమేష్ నాయక్, అనంతుల మల్లేష్,అనంతుల. కాటమయ్య,శ్రీకాంత్ ,శివ,వెంకట్ రెడ్డి, బుచ్చి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నారయ్య , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వన మహా సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ కార్తీక మాసం సందర్భంగా పైలాన్ కాలనీ కోదండ రామాలయాన్ని సందర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు నల్గొండ జిల్లా ఎంపీ రఘువీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీ కి ప్రత్యేక పూజలను నిర్వహించారు.శనివారం నందికొండ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు మరియు నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ,ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ రఘువీర్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాములకు మరియు పట్టణ ప్రజలకు చైర్మన్ అన్నపూర్ణ కార్తీక వన మహా సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుముల వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్,తిరుమలగిరి మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,నందికొండ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్ పాటు శారీరక దృఢత్వం సాధ్యం

## న్యూ డైమెన్షన్ పాఠశాలలో క్రికెట్ పోటీలు ప్రారంభం

## సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి





భువనగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు విద్యతోపాటు క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెపొదించుకునేందుకు విద్యార్థులు భాగస్వాములై ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, సువాలి ఎస్టేట్ చైర్మెన్ పులిమామిడి సుభాష్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ పాఠశాల ఆవరణలో అండర్11 ఇంటర్ స్కూల్స్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పై ఆసక్తిని పెంపొందించుకోవాలని, చిన్నప్పటి నుంచే ఫిట్నెస్‌ను కాపాడుకోవాలన్నారు. విద్యార్థులకు ఏ క్రీడల పై ఆసక్తి ఉంటే తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అంతకుముందు జాతీయ గీతాన్ని ఆలపించి క్రీడా జ్యోతిని వెలిగించారు. క్రీడాకారుల పరిచయం అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూ డైమెన్షన్ డైరెక్టర్ పులి మామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇనగాల స్వేతా రెడ్డి, రూపాలి, పీఈటిలు అశోక్, నవ్య, క్రీడా కారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




మునగాల, మేజర్‌న్యూస్ : గురుకుల విద్యార్థులు అనారోగ్యం పాలు కావడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలు బంద్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల హాస్టల్లో, గురుకుల పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని మృతి చెందడంతో పాటు వందల సంఖ్యలో అనారోగ్యం పాలవుతున్నారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిగిన తప్పును సరి చేసుకోకుండా ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేశాయని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులు అనారోగ్యం బారిన పడటాన్ని కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, చందు ముస్తఫా వేణు సాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ యువతకు వివిధ కోర్సులకు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ డైరెక్టర్ పిఎస్ఎస్ఆర్ లక్ష్మి శనివారము ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు ఎలక్ట్రిషన్, సోలార్ సిస్టం ఇన్‌స్టాలేషన్ సర్వీస్ కోర్సుకు గాను 6 నెలల కాలపరిమితి, విద్యార్హత ఐటిఐ /డిప్లమా పాస్, కంప్యూటర్ హార్డ్ వేర్, సెల్ ఫోన్ ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కోర్సుకు గాను 6 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోజి, క్విల్డ్ బ్యాగ్స్ మేకింగ్ కోర్సుకు గాను 6 నెలలు కాలపరిమితి, విద్యారత 8 పాస్ అయి ఉండాలని అర్హాత గల 18 నుండి 35 వయసు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హాత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, ఇన్ కమ్ సర్టిఫికెట్లతో డిసెంబర్ 9న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ : 9133908000, 9133908111, 9133908222, 9948466111 లను సంప్రదించాలని తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్



తిరుమలగిరి మేజర్‌న్యూస్:- తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయరాములు జిల్లా కలెక్టర్ నందాలాల్ పవర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశం అయ్యారు. అనంతరం తిరుమల గిరి మున్సిపాలిటీలోని సీ.సీ.రోడ్ల ,డ్రైనేజీలు,లాం,టి పలు అబివృద్ది పనులు ప్రారంబించడానికి టీయుఎఫ్ఐడీసీ నిదులు వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌నుకోరారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న



**- ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం - వివాహం చేసుకునే నూతన వధూవరులకు సైదన్న పెళ్లి కానుక**

**- వృద్దులకు సైదన్న ఆర్థిక భరోసా - పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత - మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం**

తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ అన్నారు. శనివారం స్థానిక గ్రేట్ వే పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎంతోకాలంగా విద్యాబోధన చేస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు ఆయన చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, చెకుముకి కన్వీనర్ వంగూరి శ్రీనివాస్‌కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. సహాయం చేయడానికి ఆస్తి అంతస్తులు డబ్బు హెూదా అవసరం లేదని మంచి మనసుండాలని నిరూపిస్తున్నాడు. ఇప్పటివరకు మండల కేంద్రంలో అన్ని వర్గాల పేద ప్రజలకు, ఆపదలలో ఉన్నవారికి, కొత్తగా వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఎందరో పేద విద్యార్థులకు వారి చదువు ఖర్చు నిమిత్తం సహాయం చేస్తూనే ఉన్నారు. అన్నా అని పలకరిస్తే నేనున్నానంటూ వినూత్న రీతిలో కార్యక్రమాలు చేస్తున్నారు. ఎందరో యువకులు రోడ్డు ప్రమాదంలో గాయపడి నప్పుడు వారికి దగ్గరుండి కావలసిన ఏర్పాట్లు ఆర్థిక సహాయం వైద్య పరమైన వివరాలను తెలియజేస్తూ తనదైన శైలిలో ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వీరశేఖర్ మిషన్ పరివర్తన పై అవగాహన విద్యార్థులకు కల్పించారు. విద్యార్థి దశలోనే మత్తుమందు గంజాయి వంటి వ్యసనాలకు తావివ్వొద్దని మొబైల్ ఫోన్ వాడకం తగ్గించాలని అపరిచిత వ్యక్తుల పట్ల చాటింగ్ లాంటివి చేయవద్దని విద్యార్థులకు సూచించారు. ఇటీవల కాలంలో చాలామంది విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఏ చిన్న సమస్య వచ్చినా పెద్దలకు లేదా స్నేహితులకు తెలియజేస్తూ పరిష్కార దిశగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మచారి మాట్లాడుతూ విద్యార్థికి క్రమశిక్షణ ఎంతో అవసరం అని అట్టి ద్వారానే అన్ని రకాల సత్ఫలితాలను సాధించవచ్చు అని ఆయన తెలిపారు. అంతేగాక ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఎస్సై ని పాఠశాల యాజమాన్యం, పగడాల సైదులు యాదవ్ ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వీరశేఖర్, సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్,జనవిజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు వంగూరి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ బ్రహ్మచారి, రిషి గ్రేట్ వే ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చారి, వెంకటరెడ్డి, షేక్ బషీర్, ఎడవెల్లి శ్రీనివాస్, సయ్యద్ బాబా, రాజశేఖర్,సి. హె. చ్ మంజుల,సరిత, శోభ,మోక్షారాణి, లక్ష్మీ, మల్లీశ్వరి, వహీదా, రాధిక, మంజుల, భాను సుల్తానా,మంజుల, ఎం.కళ్యాణి, రాజ్యలక్ష్మి,హాస్టల్ వార్డెన్లు జి. అరుణ,సిహెచ్ సింహాద్రి, పి ఈ టి లు ప్రవీణ్ కుమార్,లచ్చు నాయక్, ఆయాలు సరిత, నాగమ్మ, జూపల్లి మట్టయ్య, గ్రామస్తులు షేక్ గాలీబ్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి, అధికారులు

## రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం





దామరచర్ల, మేజర్న్యూస్ : విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్లో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్తో అస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిధర్ విష్ణు రాహుల్ సాగర్ దత్తు చంటి వంశీ అజయ్ నాగరాజు కిరణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న

# అభివృద్ధి సంక్షేమ పథకాల పై కళా ప్రదర్శనలు

చిలుకూరు, మేజర్న్యూస్ : ప్రజా పాలన కళాయాత్ర 12వ రోజున చిలుకూరు మండలం కొండాపురం, బేతవోలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలలల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, కార్యదర్శులు రాము, సరూపిద్దీన్, జూనియర్ అసిస్టెంట్ బ్రహ్మారెడ్డి, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు పాలకుర్తి శ్రీకాంత్, డప్పు శంకర్, పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ, శిరీష, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్లో

# జిల్లా స్థాయిలో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు



చండూర్, మేజర్న్యూస్ : తెలంగాణ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం గత వారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో చండూరు మండలం నుండి స్థానిక గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివ ప్రియ (10వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి), ఎం.ఇందు (8వ తరగతి) ముగ్గురు విద్యార్థులు మండల మొదటి స్థానం సాధించి ఈనెల 28వ తేదీన నలగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొని జిల్లా స్థాయి తృతీయ స్థానం సాధించినారు. ఇట్టి విజేతలను మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి మరియు ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నల్లగొండ జిల్లాలో మండల స్థాయిలో విజేతలైన 86 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారని మండల విద్యాశాఖ తరపున విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను మరియు ఉపాధ్యాయులను అభినందిస్తున్నానని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, రఘు సురేష్, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

తుర్కపల్లి, మేజర్న్యూస్ : రైతులను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ యొక్క లక్ష్యం అని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మహబబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే రైతు పండుగలో భాగంగా విజయోత్సవ సభ కు తుర్కపల్లి మండలం పరిసరాల గ్రామాల రైతులు భారీగా తరలి వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,.. రైతులను అభివృద్ధి పదంలో నడిపించి వారిని రాజు చేయడమే ప్రభుత్వ యొక్క ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వం కల్పించిన సకల సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. రైతులు మంచి పంటలను ఎంచుకొని అధిక ధరలకు విక్రయించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు. అందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని దిగ్వయంగా కొనసాగించాలని,త్వరలోనే ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఉమా శ్రీ, ఏఈవోలు ఉమారాణి, దివ్య, పృద్వి, వెలుగు సిసి పరశురాం, రైతులు ఉన్నారు.



## పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో

# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

నూతనకల్, మేజర్న్యూస్ : మండలంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల బందును విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు మండల నాయకులు ఉప్పల మణికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ హాస్టల్స్,గురుకుల పాఠశాలలలో ఫుడ్ పాయిజన్,వరుస ఘటనలపై ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించడం జరిగిందని అన్నారు.కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం పరిపాలన లోపం అని విద్య శాఖక నిధులు కేవలం 8% బడ్జెట్లో కేటాయించడం దుర్మార్గమని అన్నారు. అందుకనే ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరుగుతున్నాయని, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యార్థినిలకు మరుగుదొడ్ల సమస్య కీలకంగా ఉందని చలికాలంలో విద్యార్థినీలకు ఆశ్రమ పాఠశాలల్లో దుప్పట్లు కూడా అందించలేదని ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలు అట్లనే మిగిలిపోయాయని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని బడ్జెట్ ను అధిక శాతం కేటాయించాలని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి,నిఖిల్, సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలలో ఘనంగా రైతుల పండుగ ఉత్సవాలు

నూతనకల్, మేజర్న్యూస్ : మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోనీ రైతు వేదికలలో రైతుల పండగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని రైతు వేదిక లో వీడియో కాన్ఫరెన్స్ లో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాలను వీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళి బాబు,విస్తరణాధికారులు జానయ్య,సాయి ప్రసాద్,రైతులు గాజుల వెంకటయ్య,కృష్ణ నాయక్,బండపల్లి సాగర్,పసుల అశోక్ యాదవ్,కోటిరెడ్డి,శ్రీధర్ నాయక్,నరసింహ,మరికంటి అశోక్,మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు

నూతనకల్, మేజర్న్యూస్ : తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ను, వైస్ చైర్మన్ ను, డైరెక్టర్లను నియమించడానికి కృషిచేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ను చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న లతోపాటు డైరెక్టర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించి రైతుల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జటంగి లింగయ్య, కారింగుల యాకసాయులు,బత్తుల నాగమల్లు,కొమ్ము వెంకన్న, భానోత్ శ్రీను,పాక అమృతమల్లు, నసీమున్నీసా బేగం,సగ్గం నరసయ్య,వాసం వెంకన్న,భూక్య మధులు, మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల ఆవిలమల్లు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి ఊరేగింపు

భూదాన్పోచంపల్లి, మేజర్న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అయ్యప్ప స్వామి భక్త సమాజం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శనివారము ఈ సందర్భంగా దేవాలయంలో మహాగణపతి హెూమం, పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు . సాయంత్రము స్వామి వారిని ప్రత్యేకతలో అలంకరించి పురపాలక పురవీధుల గుండా మేళ తాళాలతోఊరేగించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం సభ్యులు రాపోలు రామచంద్ర ,భారత లవ కుమార్, యన్నం శివకుమార్, మెరుగు గోపాల్ యాదవ్, రేపాక జగన్ గుప్త, బొడిగె బాబు, గంగపురంవెంకటేష్, బొబ్బల జైపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, బొడిగ లింగం, కీర్తి సంజీవ, దోర్నాల గణేష్, చిలువేరు బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, గుండు శ్రీరాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు రైతులు



కోదాడ, మేజర్‌న్యూస్ : కాపుగల్లు రైతు వేదక నందు శనివారం మహబూబ్‌నగర్‌లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు సూర్యం, ఓరుగంటి శ్రీనివాస రెడ్డి, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, ఏవో రజిని ఏఈఓలు జాన్సి, సల్మా, రైతు సోదరులు పాల్గొన్నారు.

# కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా హాడ్స రాణి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా జి.హాడ్స రాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె గతంలో గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఇచ్చిన ప్రిన్సిపల్ పదోన్నతుల్లో భాగంగా ఆమె కోదాడ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపల్‌గా నియామకపు ఉత్తర్వులుపొందారు. ఆమె ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ చందా అప్పారావు నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధ్యాపకుల, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించక ముందుగా కళాశాల స్థల దాతలు కొండపల్లి రాఘవమ్మ, రంగారావు దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో ఘనమైన చరిత్ర గలిగిన కెఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించిన హాడ్స రాణిని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సిబ్బంది ఘన స్వాగతం పలికి పూలమాలలు బొకేలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం తమ్మర వద్ద ఉన్న మామిడి తోటలో కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఉసురు చెట్టుకి పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఆటలు పోటీలు నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకురాలు మాట్లాడుతూ భోజనాలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకురాలు కృష్ణవేణి రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఓ.పి.యస్‌ను పునరుదరించండి

### బక్క శ్రీనివాస్ చారి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సిపిఎస్, యుపిఎస్‌ను ఒప్పుకోము – ఓపిఎస్ పునరుద్ధరణ మాత్రమే కావాలి. బక్కా శ్రీనివాస చారి టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, ఎన్ఇపి 2020ని వెనక్కి తీసుకోవాలనే డిమాండ్‌తో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో పాల్గొన్న సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని, పాత పెన్షన్ ను పునరుద్ధరణ చేయాలన్నారు. దేశం నలుమూలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ మహాధర్నాకు ఎస్టిఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు హరికృష్ణ అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యుడు శివదాసన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఎన్ఈపి ప్రజల కోసం లేదని కార్పొరేట్ల కోసం మాత్రమే ఉందన్నారు. అదేవిధంగా ఈ ధర్నా లో ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.పి.సాను, మయూఖ్ బిశ్వాస్‌లు కూడా ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, నాగమణి, శ్రీనివాసరెడ్డి, చిన్న వెంకన్న, కె.విజయలక్ష్మి, వెంకట్ రెడ్డి, అమరయ్య, ప్రతాపరెడ్డి, జ్యోతి, స్వాతి, లలిత, తదితరులు నల్లగొండ జిల్లా నుండి పాల్గొన్నారు.

# నాట్కో ట్రస్ట్ ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటు

### విద్యార్థులకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు అభినందనీయం ఎంపీ రఘువీర్ రెడ్డి

### సొంత నిధులతో వాక్ వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో నాట్కో ట్రస్టు ద్వారా 80 లక్షల వ్యయంతో నిర్మించిన మౌలిక సదుపాయాలను ప్రారంభోత్సవం కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. వారికి పాఠశాల విద్యార్థులు ఎన్.సి.సి గౌరవ వందనం పలికారు. శనివారం హిల్ కాలనీ బిసి గురుకుల పాఠశాలలో నాట్కో ట్రస్టు ద్వారా నిర్మించిన మౌలిక వసతులను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానంగా ఉన్న సమస్యలు వాటర్ ట్యాంక్, మరియు వాటర్ మోటార్స్, సదుపాయం పిల్లలకు వాక్ వే బ్రిడ్జి ఇతర సమస్యలు ఉన్నాయని వివరించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని గుర్తించి నిర్మించిన నాట్కో ట్రస్ట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తాం అని అన్నారు. నాట్కో ట్రస్టు విద్యార్థులకు మరిన్ని సేవలు అందించాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకుంటానన్నారు అని ఈ సందర్భంగా ఎంపీ నిధులతో తక్షణమే వాటర్ ట్యాంక్ నిర్మిస్తామన్నారు. ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానంగా ఉన్న సమస్య విద్యార్థులు జాతీయ రహదారిపై అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఇకపై విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే తన సొంత నిధులతో, వాక్ వే బ్రిడ్జి నిర్మిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. మరియు నియోజకవర్గ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తానని అన్నారు. నాట్కో ట్రస్టు సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో నాట్కో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలకు కృషిచేయాలని ఎమ్మెల్యే నాట్కో ట్రస్ట్ వారిని కోరారు. నాట్కో ట్రస్ట్ ఎండి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా నిర్మించిన సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ట్రస్టు ద్వారా మరిన్ని సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ,వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగతా నాయక్,మాజీ వైస్ చైర్మన్ బిన్ని,తిరుమలగిరి మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, నాయకులు ఉంగరాల శ్రీనివాస్, బాలాజీ, నాగరాజు యాదవ్. మేనేజర్ రంజిత్,పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# విధులలో పనిఒత్తిడి తగ్గించేందుకే పరేడ్

### సీఐ జి.చరమందరాజు

హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ సిఐ జి చరమందరాజు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి శారీరక, మానసిక పని ఒత్తిడి తగ్గించేందుకు, క్రమశిక్షణ కోసం శనివారం పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బందితో పరేడు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తమ విధులను మానసిక,శారీరక ఒత్తిడికి గురికాకుండా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని,ఫుడ్ పాయిజన్ పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మునుగోడు మండలం లోని కొంపల్లి, మునుగోడు, పలివెల, కిష్టాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా బంద్ చేస్తూ వారు మాట్లాడారు,రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన ఆహారం అందక విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థుల ప్రాణాలు సైతం పోతున్నాయని, ఇంత జరుగుతున్నా కూడా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి తమకేమీ పట్టలేదు అన్నట్టు వ్యవహరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పత్రిక ప్రకటనల వరకే కాకుండా, వాస్తవ తప్పులను గుర్తించి పూర్తిస్థాయిని వేదికను ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు మధ్యాహ్న భోజన సమయంలో భోజనాలు చేయాలని, రాత్రి వేళలో గురుకులాల్లో నిద్ర చేస్తే విద్యార్థుల సమస్యలలు తెలుస్తాయని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అంతేకాకుండా, సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్ లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నము ప్రభుత్వం చేస్తుందని, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పగిళ్ల సాయి తేజ, డివైఎఫ్ఐ నాయకులు పరుస గోని లింగస్వామి, చేకూరి ప్రేమ్ సాగర్, జిల్లపల్లి శివ, ఏఐవైఎఫ్ నాయకులు కట్ట దశరథ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, సాయి కృష్ణ, మనిషా తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రి శివాలయాల్లో పూజలు చేసిన శర్మ దంపతులు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శనివారం స్టేట్ ఫైనాన్స్ కమిషన్ జాయింట్ సెక్రటరీ దాచవరం సోమేశ్వర విశ్వనాధ శర్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో పిల్లలమర్రి శివాలయాల్లో పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గతంలో ఆదరణ లేకుండా ఉన్న చారిత్రక ఆలయాలు కార్తీక మాసంలో వచ్చిన భక్తుల రద్దీని గుర్తు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. చారిత్రక ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాసు పవన్




బీబీనగర్,మేజర్,న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాసు పవన్ ఆరోపించారు.శనివారం మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా బంద్ విజయవంతంగా చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు.విద్యార్థి చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలే జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మనుగూరు జిల్లాలో జరిగిని పాయిజన్ ఘటనపై విచారణ జరిపించి ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.రాష్ట్రంలో నాసిరకం బియ్యం,నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధర లను అమలు చేసి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు.లేని పక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ పాల్గొని మద్దతు ప్రకటించారు.విద్యార్థి నాయకులు బండారు భగత్,చరణ్,శివ,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న బిజెపి

### 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

### మూసి ప్రక్షాళన పేరుతో కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగిస్తున్న రేవంత్ ప్రభుత్వం

### జిల్లా మహాసభలలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,

### మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు విమర్శ




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : రాజ్యాంగ విలువలను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ (మల్లు స్వరాజ్యం నగర్, ఉప్పల కాంత రెడ్డి) ప్రాంగణంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, మద్దెల జ్యోతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన సిపిఎం జిల్లా మహాసభలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మరోపక్క అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్నిపొగుడుతున్నారని అన్నారు. రాజ్యాంగంలోని మూల సూత్రాలైనప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయంవంటి వాటినితుంగలో తొక్కుతుందనిఅన్నారు. మరోపక్క రాష్ట్రాల హక్కులనుకాలరాస్తుఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మతం, ఒకే ఎన్నిక అంటూ రాజ్యాంగ విలువలను సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలనుఅమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిరైతు పండుగ అనిఅంటున్నారని రైతులకు ఇచ్చిన హామీలుఅమలు జరిగినప్పుడే రైతులకు పండుగఅన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాలు అవుతున్న ఇచ్చిన హామీలైనరైతుల రుణమాఫీ,రైతు భరోసా,వ్యవసాయ కార్మికులకు 12000, కౌలు రైతులకు సహాయం, మహిళలకు 2500, అర్హులైన పేదలకు ఐదు లక్షలకు ఇంటి నిర్మాణం వంటి హామీలు నేటికీ కాలేదన్నారు. రైతాంగానికి అన్ని పంటలకు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చిత్తశుద్ధిగా అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందనిఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు కాక మరో 13వాగ్దానాలు అమలు చేసిందనిఅమలు చేసిన వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతటీఎస్ ను టీజీగా, రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహంతప్పఏ ఒక్కటిచేయలేదన్నారు.మూసి ప్రక్షాళన పేరుతో 1,50 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. మూసి మురికిలేకుండా చేయాలన్నారు. ఫార్మా ఇండస్ట్రీ నుండి వస్తున్నరసానిక వ్యర్థ పదార్థాలను రాకుండా చూడాలన్నారు.మూసి వ్యర్థాలను ప్లాంట్ల ద్వారా శుద్ధి చేయాలని కోరారు. మూసి సుందరీ కరణ పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతనే కూల్చాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల లాభాల కోసం మూసి ప్రక్షాళన అంటూ రేవంత్ ప్రభుత్వం ముందుకొచ్చిందని విమర్శించారు. అదాని దగ్గర 100 కోట్ల రూపాయలు రేవంత్ ప్రభుత్వం సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ఇచ్చిందన్నారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంబానీ, ఆదానిల పై యుద్ధం చేస్తున్నానని చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం అదాని వద్ద 100 ఓట్ల విరాళం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ముందుకురావడం లేదన్నారు. కేసుల భయంతో బిజెపి దుర్మార్గాలను ప్రశ్నించడం లేదనిఅన్నారు. బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు మాత్రమే నికరంగా పోరాడుతారని అన్నారు.

***<u>తెలంగాణ సాయిధ పోరాట అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకుపోదాం</u>***

***<u>సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి</u>***

తెలంగాణ సాయుధ పోరాట వారసుల వారసత్వాన్ని ముందుకు తీసుకపోవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సూర్యాపేటకుఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. ఎన్నో త్యాగాలు, ఎన్నో బలిదానాలకు నిలయమైనసూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వంమతం పేరుతోరాజకీయం చేస్తుందన్నారు.ఈ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజలపై మత చిచ్చు పెడుతూ రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ మతోన్మాద చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలో మైనార్టీలకు, దళితులకు, మహిళలకు రక్షణ కరువైందన్నారు. దేశంలోని కోట్లాదిమంది ప్రజల సంపదను అంబానీ, ఆదానీలకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. లాభాలనుకున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. దేశంలో రోజురోజుకు ధరలు పెరుగుతుంటే పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. కెసిఆర్‌ను తలపించేలా రాష్ట్రంలో రేవంత్ పరిపాలన కొనసాగుతుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం సూర్యాపేట జిల్లాలో ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాల నిర్మాణ నివేదికను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ మహాసభల ప్రారంభానికి సూచికంగా పార్టీ పతాకాన్నిసిపిఎం సీనియర్ నాయకులు పారేపల్లి వెంకయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీలో పనిచేసి మృతి చెందిన అమరవీరులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వంవెంటనే కృషి చేయాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు తీర్మానం ప్రవేశపెట్టగా ఆ తీర్మానాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి బలపరిచారు. ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.